**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.01.05.2018.**

## ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్

ఈ రోజు ది.01.05.2018వ తేది మధ్యహ్నాం సుమారు 12.30 గంటలకు విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు ముఖ్యమంత్రి గారు తుమ్మల పల్లి కళాక్షేత్రములో ఉన్న కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించే సమయంలో ఏలూరు లాకుల వద్ద ఒక వ్యక్తి రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉండగా అతనిని కొట్టిన వ్యక్తి చేతిలో ఒక రాయి పట్టుకుని దగ్గర నించుని ఉండటం గమనించడం జరిగింది. వెటనే అప్రమత్తమై ఆ రాయితో ఉన్న వ్యక్తి మరలా పడిపోయిన వ్యక్తిపై దాడి చేసేలోపు అతన్ని సమీపించి గన్‌మెన్ సహాయంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీకోవడం, వెనువెంటనే గాయపడిన వ్యక్తిని గన్‌మెన్ సహాయంతో ఆటోలో గ్లోబల్ హాస్పటల్‌లో చేర్పించడం జరిగింది. అంతే కాకుండా సకాలంలో అప్రమత్తమై గాయపడిన వ్యక్తిని హాస్పటల్‌లో చేర్చడం వలన అతని ప్రాణాలను కాపాడటమే కాకుండా ప్రాణహాని జరగకుండా చూడటం జరిగింది.

విచారణలో...గుంటూరు జిల్లా, నల్లపాడుకు చెందిన గుంజి బాల కోటేశ్వర రావు (25) కారు డ్రైవర్‌గా పని చేయు చుండగా ప్రస్తుతం ఆరోగ్యం బాగోక ఇంటివద్దనే ఉంటుండగా తన తమ్ముడు అయిన వరప్రసాద్ విజయవాడ పటమటలో తన అత్తగారి ఇంటి వద్ద ఉంటుండగా తనను చూచుటకు గాను ది.01.05.2018వ తేది ఉదయం 9 గంటలకు నల్లపాడు నుండి బయలు దేరి విజయవాడ బస్‌స్టాండులో దిగి వెళ్ళుతుండగా మార్గమద్యంలో ఏలూరు లాకులు వద్దకు వచ్చు సరికి అక్కడ ఉన్న ఒక వ్యక్తిని పటమట వెళ్ళాలి అని అడగగా అతనికి తనకు మధ్య మాటామాటా పెరిగి ఎంటిరా నీకు చెప్పేది అని క్షణికావేశంలో ప్రక్కనున్న రాయితీసుకుని తన తలపైన, ఎదురు ఛాతీ మీద కొట్టగా రక్త గాయం అయ్యి క్రింద పడిపోగా అటుగా వెళ్ళుతున్న విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషనర్ గారు అది గమనించి గన్‌మెన్ సహాయంతో గాయ పడిన వ్యక్తిని హాస్పటల్‌కు పంపించి కొట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని గవర్నర్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గాయపడిన వ్యక్తి వెంటనే హాస్పటల్‌కు తరలించి ప్రాణాలు రక్షించిన విజయవాడ జాయింట్ పోలీస్ మీషనర్ గారిని మరియు సిబ్బంది పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

-- xx --